సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్

ప్రత్యామ్నాయ అభివృద్ధిలో దేశానికే మోడల్ కేరళ

◆ సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి ◆ 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి- కేరళ ప్రభుత్వ నమూనా' పై ముఖాముఖి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, అనంతపురం కలెక్టరేట్

కేరళ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ప్రత్యేకమైన ప్రణాళికతో వామపక్ష పార్టీలు అభివృద్ధి పథంలో నడిపించాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పరిషత్ సమావేశం హాలులో 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి- కేరళ ప్రభుత్వ నమూనా' అన్న అంశంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.ఎ.బేబి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన అంగ్లంలో చేసిన ప్రసంగాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయనంద్ తెలుగులోకి అనువదించారు. దేశంలో వామపక్ష పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు కేరళలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్రంపై వామపక్ష పార్టీల ప్రభావం ఏ విధంగా ఉంటూ వచ్చిందని వివరించడమే కాకుండా, ఆ ప్రభావం మూలంగా ప్రజలకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతూ వచ్చిందన్నది తెలిపారు. పెట్టుబడిదారీ దేశంలోనే కేరళలో ఏ మేరకు ప్రత్యామ్నయ విధానాలు అవలంభించగలిగారన్నది చెప్పారు. సంపద పున:పంపిణీని కొంత వరకైనా చేపట్టడం ద్వారా వేతనాల్లో ఇతర రాష్ట్రాల్లో కంటే అధికంగా ఉన్నాయన్నది తెలియజేశారు. అందుకే వలస కార్మికులు ఎక్కువగా ఈ రాష్ట్రానికి వస్తూ ఉంటారన్నారు. విద్యా, ఆరోగ్యానికే కాకుండా గ్రామ స్థాయి నుంచి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం, వాటిని అమలు చేయడం జరుగుతోందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రణాళిక సంఘాన్నే రద్దు చేసినప్పటికీ కేరళ రాష్ట్రంలో ప్రణాళిక మండలి ఉందని తెలిపారు. ఆర్థికవేత్తలను వైస్ ఛైర్మన్‌గా పెట్టి ఈ ప్రణాళికలను అమలు చేయడం ద్వారా ప్రజలకు అవసరమైన అభివృద్ధి సాధ్యమవుతోందని వివరించారు. స్థానిక సంస్థలకు బడ్జెట్‌లో 35 నుంచి 40 శాతం నిధులు కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఇక్కడ ప్రణాళిక పైనుంచి కాకుండా దిగువ నుంచి రావడం వాటిని అమలు చేయడం ద్వారా ప్రజలకు అవసరమైన పనులు చేపట్టేందుకు వీలుంటుందన్నారు. అక్షరాస్యతకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్టు తెలిపారు. తద్వారా ఈ కాలంలో ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారన్నారు. ఆంగ్ల విద్య ప్రోత్సహం కోసం ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. సామాజిక భద్రత విషయంలోనూ చర్యలు చేపడుతోందన్నారు. కేరళ రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలుంటే 65 లక్షల కుటుంబాలకు సామాజిక పింఛను సౌకర్యం కల్పిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పేపరు మిల్లు, విమానాశ్రయాలను ప్రయివేటుకు అప్పగించే ప్రయత్నం కేంద్రం చేస్తే, వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి బాటలో పయనింపజేస్తోందని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎక్కువనే చెప్పారు. ప్రధానంగా యువత కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు అమోఘమన్నారు.

ముఖాముఖిలో మాట్లాడుతున్న ఎం.ఎ.బేబి

నేడు బహిరంగ సభ

అనంతపురం నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద బహిరంగ సభను సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5-30 గంటలకు జరిగే ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులు ప్రధాన వక్తలుగా హాజరుకానున్నట్టు ఆయన తెలిపారు. ఈ సభకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా పలువురు ఎం.ఎ.బేబిని కేరళ అభివృద్ధిపై పలు ప్రశ్నలు వేశారు. ఇందుకు ఆయన సమాధానం ఇచ్చారు.

ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న పురప్రముఖులు

కేరళ రాష్ట్రంలో కూడా అసమానతలు ఉన్నాయి.? ఎందుకు.?
మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్

దేశంలో పోలిస్తే కేరళలో అసమానతలు చాలా తక్కువ. అయినప్పటికీ వాటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాలనలో ప్రజలను కూడా భాగస్వామ్యులను చేస్తున్నాం. కమిటీలు వేసి ప్రజలకు ఏమి కావాలో, ఏమి చేస్తే బాగుంటుందో వారి ఆలోచనలు సేకరించి అసమానతలు రూపుమాపడానికి చర్యలు తీసుకుంటున్నాం.

సిపిఎస్‌ను కేరళ ప్రభుత్వం రద్దు చేస్తుందా.?
యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగమయ్య

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి దేశంలో అనేక రాష్ట్రాలు నిర్ణయించాయి. అందులో కేరళ కూడా ఉంది. అయితే అమలు చేయడానికి ప్రయోగాత్మక సమస్యలు ఉన్నాయి. వాటిని అధిగమించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

కేరళ ప్రభుత్వం ఎన్నికైన రెండు ఏళ్లకే కూల్చివేశారు.? ఎందుకు.?
విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎజి.రాజమోహన్

దేశాన్ని కాంగ్రెస్ అత్యధిక కాలం పరిపాలన చేసింది. ఆ తరువాత బిజెపి ప్రభుత్వం పరిపాలన చేశాయి. ఆ మేరకే ఆయా రాష్ట్రాల్లో ఆపార్టీ ప్రభుత్వాల ఏర్పాటుకే పని చేశాయి. ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టుల ప్రభుత్వం కేరళలో ఏర్పాటైంది. కమ్యూనిస్టు పార్టీ లేకుండా చేయడానికి సిఐఎ కుట్ర చేసి కూల్చి వేసేలా చేశాయి. ఇండియన్ అంబాజిటర్ తన పుస్తకం రాయడంతో బహిర్గతమైంది.

కేరళలో కూడా రైతులు ఆత్మహత్యలు జరుగుతున్నాయి.?
ప్రజా సంఘాల నాయకుడు హరి

కేరళ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం కేంద్ర ప్రభుత్వ పథకాలే. కొన్ని పంటలకు కేంద్ర పథకాలు అనుసంధానంగా ఉంటాయి. పండించిన పంటలను కొనుగోలు చేయకపోవడం, రాష్ట్ర రైతుల పంటలను కాదని ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయడం వంటి మార్కెట్ సమస్యలు తలెత్తి ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు ఆత్మహత్యలు చాలా తక్కువ శాతమే జరుగుతున్నాయి. వాటిపై కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తోంది.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు

మొదలైన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

◆ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎం.ఎ.బేబి హాజరు

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు బుధవారం నుంచి అనంతపురం నగరంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బుధవారం నాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం నగరంలోని రేడియెంట్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎం.ఎ.బేబిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నేడు, రేపు రాష్ట్ర కమిటీ సభ్యులందరూ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ నాయకులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు.

మత విద్వేషాలను రేపుతున్న బిజెపి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ప్రజాశక్తి కదిరి టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మతవిద్వేషాలను నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై రేపుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ విమర్శించారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన శాఖ కార్యదర్శుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాలు కులాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీ కరణ చేయడానికి పూనుకుందన్నారు. ఇదే జరిగితే వేలాది మంది కార్మికులు రోడ్ల మీద పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పంటల బీమాలో రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదన్నారు. అమ్మ ఒడి బటన్ నొక్కినప్పటికీ ఇప్పటికీ చాలామందికి అందలేదన్నారు.కార్మికులు కర్షకుల తరపున సిపిఎం పోరాటాలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు, సిఐటియు నాయకులు జగన్మోహన్, సాంబశివ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి, శివన్న, పెద్దన్న, శ్రీరాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

2023 - 24 ఆర్థిక సంవత్సరానికి కొత్త అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టులు హెల్త్ స్కీమ్ కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రీమియం మొత్తం రూ. 1250 వెబ్ సైట్ ద్వారా చలానా చెల్లించి గతంలో జారీ చేసిన హెల్త్ కార్డు జిరాక్స్, ప్రస్తుత అక్రిడేషన్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జిరాక్స్‌లతో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. రెన్యువల్ కాకుండా కొత్త స్కీమ్ లో చేరాలనుకుంటే డిపిఆర్ఒ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ వాటా రూ.1250 కాగా జర్నలిస్టుల వాటా రూ.1250 చెల్లించాలన్నారు. ఈ స్కీం ద్వారా భార్య పిల్లలు, తల్లిదండ్రులు లబ్ధి పొందవచ్చన్నారు. అనారోగ్యం సంభవించినప్పుడు ప్రతిసారి రెండు లక్షల వరకు ఏడాదిలో ఎన్నిసార్లు అయినా వైద్య సదుపాయం పొందవచ్చన్నారు. ఈ సదుపాయాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-హిందూపురం

ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని వైసిపి సమన్వయకర్త దీపిక అన్నారు. బుధవారం పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ వద్ద గల పార్టీ కార్యాలయంలో దీపికను ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు వేణురెడ్డి, సంఘం నాయకులు విజయలక్ష్మీ, లీలాబాయి, కళావతి, జమీల్, జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, రాజారెడ్డి, రంగనాథ్, వలి సాబ్, వెంకటేష్, కిరణ్ కుమార్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దీపికకు వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌టిసి కార్మికులు

వైద్యుల ఆలోచనా విధానం అభినందనీయం

స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్సీ

వస్తువుల గురించి వివరిస్తున్న వైద్యురాలు శ్రీవాణి

ప్రజాశక్తి-హిందూపురం

నేడు విక్రయిస్తున్న ప్రతి వస్తువులోను కెమికల్, ప్లాస్టిక్ వల్ల ఏలాంటి ప్రమాదం ఉందో గుర్తించి...దీని వల్ల రానున్న తరాలు ప్రమాదంలో పడకుండా ఎంతో ముందు చూపుతో ఆలోచన చేసి వైద్యులు ప్రసాద్, శ్రీవాణిలు రియానా గ్రీన్ జీరో వేస్టేజ్ స్టోర్‌ను ప్రారంభించడం అభినందనీమని ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. బుధవారం స్థానిక బెంగళూరు రోడ్డులో బాలాజీ నర్సింగ్ హోం వైద్యులు ప్రసాద్, శ్రీవాణి ఏర్పాటు చేసిన రియానా గ్రీన్ జీరో వేస్టేజ్ స్టోర్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వైద్యులు వారి వృత్తిలో తీరిక లేక పోయిన పర్యావరణ పట్ల అలోచన చేసి కెమికల్, ప్లాస్టిక్ రహిత ఆహార పదార్థాలను విక్రయించడం సంతోషంగా ఉందన్నారు. వినియోగించే టూత్ బ్రష్ నుంచి ప్రతి వస్తువులోను ప్లాస్టిక్, కెమికల్ ఉంటుందన్నారు. దీనిని వినియోగించి బయట వేయడం వల్ల అవి భూమిలో వందల సంవత్సరాలు కరిగి పోకుండా ఉండడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. దీంతో పాటు వినియోగించిన ప్లాస్టిక్ వస్తువులను బయట వేయడం వల్ల మూగ జీవాలు తినడంతో అవి మృతి చెందుతున్నాయన్నారు. ఈ విషయాలను గమనించి జీరో వేస్టేజ్ స్టోర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. దీంతో పాటు ఇక్కడ లభించే ప్రతి వస్తువు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేయడంతో అటు రైతులకు దళారులను నమ్మి మోసపోకుండా వారికి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. వైద్యులు శ్రీవాణి మాట్లాడుతు దేశంలో ఇలాంటి స్టోర్‌లు 9 ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఉన్నాయని ఒకటి విజయవాడలో ఒకటి హిందూపురంలో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్ జబివుల్లా, వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, వార్డు ఇన్‌ఛార్జి పి కార్తీక్, కౌన్సిలర్లు అయూబ్, ముస్తాక్ పటేల్, రహమత్ బి, కిరోసిన్ బాబు, షఫీ, రోషన్ అలీ, గిరీష్, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లోకేష్ వాల్మీకి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

మేనిఫెస్టో గురించి వివరిస్తున్న టీడీపీ నాయకులు

తెలుగుదేశం పార్టీతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని 20వ వార్డు టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి పరిశే సుధాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని 20వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పరిశేసుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన సాగుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు హోటల్ మారుతీస్వామి, యూనిట్ ఇన్‌ఛార్జి అనిల్, సెక్షన్ ఇన్‌ఛార్జి మారుతి, నాయకులు ఉస్మాన్, వాల్మీకి శీన, మాధవ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల పనితీరుపై సంతృప్తి

బత్తలపల్లి : రైతు భరోసా కేంద్రాల పనితీరు బాగుందని విజిలెన్స్ సబ్ ఇన్‌స్ట్రక్టర్ శేషగిరి, విజిలెన్స్ అగ్రికల్చర్ ఆఫీసర్ వాసు ప్రకాష్ కితాబునిచ్చారు. బుధవారం మండలంలోనిపోట్లమర్రి, తంబాపురం రైతు భరోసా కేంద్రాల పనితీరును వారు పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సేవలు గురించి రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఓబిరెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ముత్యాలప్ప, సునీత తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని వార్డులలో నిరాశ్రయులకు తాము అండగా ఉంటామని సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని 34వ వార్డులో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆ వార్డులో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్నవారికి భోజన నిమిత్తం తనవంతుగా 20వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. అదేవిధంగా వార్డుల్లో వివిధ కారణాల చేత బాధపడుతున్న తులసి, నారాయణస్వామి,కళావతి,వలి, మౌలాలి,వెంకట సాయినాథ్, సాయి శిరీష, ప్రేమలత, రామ్మూర్తి, చంద్రమోహన్, రామాంజిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - తనకల్లు

తనకల్లులో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, గణేష్ రెడ్డితో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామన్ సివిల్ కోడ్ చట్టంపై వ్యతిరేక గళం వినిపించండి

హిందూపురం : భారత ప్రభుత్వం తీసుకోస్తున్న కామన్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి) చట్టం పై పార్లమెంట్‌లో వ్యతిరేక గళం వినపించి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌ను ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం పట్టణంలో ఎంపీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముస్లిం నగారా, ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ తదితరులు మాట్లాడుతుకామన్ సివిల్ కోడ్ చట్టం వల్ల దేశంలో పెద్ద ఎత్తున మత విద్వేషాలు రావడంతో పాటు ప్రజాస్వామ్యం, లౌకిక భావాలపై తీవ్ర ప్రభావంఉంటుందన్నారు. ఈ విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి, పార్టీ పెద్దలకు వివరించి వైసిపి ఎంపిలందరు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఖాజా, రీయాజ్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల హాజరు శాతాన్ని పెంచండి

రొళ్ల : ఉపాధి కూలీల హాజరుశాతాన్ని పెంచాలని ఎపిడి జయసింహ ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపిడి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఎక్కువగా పనులు కల్పించాలని, 2023 లో మంజూరు అయిన ప్లాంటేషన్ కింద రైతులు వారి వారి పొలాల్లో మొక్కలు నాటుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆజాద్, ఎపిఒతో పాటు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఎపిడి జయసింహ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ ఏడాది మంజూరైన అవెంటేషన్ ప్లాంటేషన్ మొక్కలను పొలాల్లో రైతులు నాటుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినిగం చేసుకోవాలని కోరారు.

పవన్ వ్యాఖ్యలు సమంజసం కాదు

కదిరి టౌన్ : వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తల వెంకటరమణ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ అన్నారు.ఈ మేరకు కదిరి రూరల్ మండలం కుమ్మరవండ్లపల్లి లోని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ వ్యవస్తని బలోపేతం చేయడానికి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారని అన్నారు. పట్టణాలలో ఎన్నో అవకాశాలున్నా ప్రజలకి సేవచెయ్యాలనే సదుద్దేశంతో అతి తక్కువ వేతనంతో వాలంటీరుల పనిచేస్తున్నారన్నారు. వారిపై పవన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, వైసిపి కదిరి పట్టణ అధ్యక్షులు బాహుద్దీన్,బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, పురుషోత్తం రెడ్డి, బాబా ఫకృద్దీన్, ఏసు రత్నం, జాకీర్, బుసి రెడ్డి, వాల్మీకి అంజి, బత్తల యువ సేన సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

కొత్తచెరువు : వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను కొత్త చెరువులోనే నాలుగు రోడ్ల కూడలిలో వాలంటీర్లు బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లకు పవన్‌కళ్యాణ్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

తనకల్లు : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జనసేన నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అమర్ కార్తికేయ, మాట్లాడుతూ వాలంటీర్లపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వైసిపి నాయకులు వక్రీకరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెవి. రమణ, కొట్టే అశ్వర్థ కుమార్, రమేష్ రాజు, కిషోర్, పూజారి శ్రీనివాసులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మల దహనానికి నిరసనగా బుధవారం జనసేన పెనుకొండ నియోజకవర్గ నాయకులు కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వైసిపి నాయకులు వక్రీకరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, మంజునాథ, బంగారం, రాజేష్, శ్రీదేవి, శిరీష, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఎపి వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్‌గా పొగాకు రామచంద్ర

పెనుకొండ : నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు పొగాకు రామచంద్రను ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అమ్మవారిపల్లి పొగాకు రామచంద్రను ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్‌గా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఉచిత గుండె వైద్యశిబిరం

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ క్లినిక్ డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, ఏరియా మేనేజర్ షేక్షావలి ఆధ్వర్యంలో వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెడపల్లి, నీడిమామిడి, కొట్లపల్లి , రాచువారిపల్లి, మార్లపల్లి, గోరంట్ల మండలం గంగంపల్లి, కరావులపల్లి, తదితర గ్రామాల నుండి వ్యాధిగ్రస్తులు వైద్య సేవలు పొందారు. వారికి ఉచితంగా మందులను అందజేశారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

రొద్దం : రొద్దం పంచాయతీ పరిధిలోని చిన్నగువ్వలపల్లిలో రూ, 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి చంద్రశేఖర్, సర్పంచి రూప మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.నారాయణ రెడ్డి, జెట్టి మారుతిరెడ్డి, రాజగోపాలరెడ్డి, రాజారెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం సస్పెన్షన్

గాండ్లపెంట : మండల పరిధిలోని సురువాండ్లపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నరసింహారావు విధుల నుంచి తొలగించినట్లు ఎంఇఒ కృష్ణానాయక్ బుధవారం తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెచ్‌ఎంను డిఇఒ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు,కదిరి

I.A.NO: 192/2021 in O.S.NO:650/2021

Between:
ఈరే సిద్దప్ప ...పిటీషనర్-వాది
మరియు
ఈరే సాలెమ్మ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్-ప్రతివాదులు

TO
R24:బసెట్టి సరస్వతి W/O జయన్న D.No.3-55 మూలప్ప గారి పల్లి, కురుమాల గ్రామం, నల్లమాడ మండలం,
R29:బసెట్టి రామలక్ష్మమ్మ W/O జయన్న D.No.4-163-A, శివానగర్, ధర్మవరం.
R39:కాళ సముద్రం నాగలక్ష్మి W/O రామమూర్తి D.No.4-62 బాపనకుంట, రెడ్డిపల్లి (పోస్ట్) నల్లమాడ మండలం,
R41:భోజనం లక్ష్మిదేవి W/O శివప్ప ఎ.నారాయణపురం రోడ్డు తపోవనం, అనంతపురం, అనంతపురం జిల్లా
R49:ఈరే అక్కలప్ప S/O వెంకటరామన్న,D.No.5-90 మసకవంకపల్లి, కురుమాల (పోస్ట్) నల్లమాడ మండలం.
R50:కాళ సముద్రం ఈశ్వరమ్మ W/O అద్దెప్ప, రాగానిపల్లి, గోపేపల్లి (పోస్ట్) నల్లమాడ మండలం.

రెస్పాండెంట్స్ 24,29,39,41,49 మరియు 50లకు నోటీసులు

పై అర్జీలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 31/07/2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 31/07/2023 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని పక్షములో పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా :31/07/2023
స్థలం: కదిరి

ఎ.చంద్రశేఖర్ రెడ్డి., బి.ఎ.బి.ఎల్
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు,కదిరి

I.A.NO: 187/2021 in O.S.NO:650/2021

Between:
ఈరే సిద్దప్ప ...పిటీషనర్-వాది
మరియు
ఈరే సాలెమ్మ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్-ప్రతివాదులు

TO
R24:బసెట్టి సరస్వతి W/O జయన్న D.No.3-55 మూలప్ప గారి పల్లి, కురుమాల గ్రామం, నల్లమాడ మండలం,
R29:బసెట్టి రామలక్ష్మమ్మ W/O జయన్న D.No.4-163-A, శివానగర్, ధర్మవరం.
R39:కాళ సముద్రం నాగలక్ష్మి W/O రామమూర్తి D.No.4-62 బాపనకుంట, రెడ్డిపల్లి (పోస్ట్) నల్లమాడ మండలం,
R41:భోజనం లక్ష్మిదేవి W/O శివప్ప ఎ.నారాయణపురం రోడ్డు తపోవనం, అనంతపురం, అనంతపురం జిల్లా
R49:ఈరే అక్కలప్ప S/O వెంకటరామన్న,D.No.5-90 మసకవంకపల్లి, కురుమాల (పోస్ట్) నల్లమాడ మండలం.
R50:కాళ సముద్రం ఈశ్వరమ్మ W/O అద్దెప్ప, రాగానిపల్లి, గోపేపల్లి (పోస్ట్) నల్లమాడ మండలం.

రెస్పాండెంట్స్ 24,29,39,41,49 మరియు 50లకు నోటీసులు

పై అర్జీలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 31/07/2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 31/07/2023 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని పక్షములో పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా :31/07/2023
స్థలం: కదిరి

ఎ.చంద్రశేఖర్ రెడ్డి., బి.ఎ.బి.ఎల్
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు,కదిరి

O.S.NO:650/2021

Between:
ఈరే సిద్దప్ప ...వాది
మరియు
ఈరే సాలెమ్మ మరియు ఇతరులు ...ప్రతివాదులు

TO
D24:బసెట్టి సరస్వతి W/O జయన్న D.No.3-55 మూలప్ప గారి పల్లి, కురుమాల గ్రామం, నల్లమాడ మండలం,
D29:బసెట్టి రామలక్ష్మమ్మ W/O జయన్న D.No.4-163-A, శివానగర్, ధర్మవరం.
D39:కాళ సముద్రం నాగలక్ష్మి W/O రామమూర్తి D.No.4-62 బాపనకుంట, రెడ్డిపల్లి (పోస్ట్) నల్లమాడ మండలం,
D41:భోజనం లక్ష్మిదేవి W/O శివప్ప ఎ.నారాయణపురం రోడ్డు తపోవనం, అనంతపురం, అనంతపురం జిల్లా
D49:ఈరే అక్కలప్ప S/O వెంకటరామన్న,D.No.5-90 మసకవంకపల్లి, కురుమాల (పోస్ట్) నల్లమాడ మండలం.
D50:కాళ సముద్రం ఈశ్వరమ్మ W/O అద్దెప్ప, రాగానిపల్లి, గోపేపల్లి (పోస్ట్) నల్లమాడ మండలం.

ప్రతివాదులు 24,29,39,41,49 మరియు 50లకు సమన్లు

పై అర్జీలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 31/07/2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 31/07/2023 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని పక్షములో పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా :31/07/2023
స్థలం: కదిరి

ఎ.చంద్రశేఖర్ రెడ్డి., బి.ఎ.బి.ఎల్
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి

కార్మికులు ఉద్యమాలకు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి -పెనుకొండ

గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు తమ వేతనాల పెంపు, పర్మినెంట్ తదితర సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పిలుపు నిచ్చారు.బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సత్యసాయి జిల్లా కమిటీ సమావేశాన్ని ఆసంఘం జిల్లా అధ్యక్షులు సజ్జరాయప్ప అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్నారన్నారు. కార్మికులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొడ్డు చాకిరీ చేయించుకున్నాయే తప్ప వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవటం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల తలరాత మారలేదన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి సమస్య పరిష్కారం కోసం సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు నాయకులు తిప్పన్న, మహేష్, శ్రీరాములు, గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ నాయకులు ఆది, అక్కలప్ప, మహబూబ్ బాషా, మద్దిలేటి, ఆదినారాయణప్ప, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్మికులు

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసే వరకు ఉద్యమం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

మున్సిపల్ ఉద్యోగ కార్మికులను పర్మనెంట్ చేసే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని సాయి ఆరామం అతిథిగృహంలో ఆ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులు మారుతున్నా మున్సిపల్ కార్మికుల తలరాతలు మారలేదన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత మొండి చేయి చూపుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు వారం రోజులు పని మానేస్తే పట్టణాలు కంపుకొడతాయన్నారు. కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న కార్మికులను చంద్రబాబు పాలనలో అవుట్ సోర్సింగ్ విధానం తెచ్చాడన్నారు. దీంతో జగన్ అధికారంలోకి వచ్చి కార్మికులను ఉద్యోగులుగా మార్చుతానని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులు అని పేరు పెట్టి సంక్షేమ పథకాలను రద్దు చేశాడన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల కార్మికులు నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు జగదీష్, సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్, బాబావలి, కార్మిక సంఘం నాయకులు పెద్దన్న, రామయ్య, నాగార్జున, వెంకటలక్ష్మి, రామాంజనమ్మ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో వ్యక్తి మృతి

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వ్యక్తి ప్రమాదంలో మృతిచెందాడు. గ్రామానికి చెందిన ఆవుల నరసింహులు (బోడెప్ప) (62) జెసిబి తగిలి బుధవారం మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. ఆవుల బోడెప్ప గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిలో కానుగ చెట్ల మాటున ఉండగా అది గమనించని జెసిబి డ్రైవర్ జెసిబి ముందు భాగం బకెట్ తగిలించడంతో ఆవుల బోడెప్పకు బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యమంలో మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని పుట్టపర్తి రూరల్ ఎస్ఐ సందర్శించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాట జూదరులు అరెస్టు

మడకశిర రూరల్ : మండలంలోని బలసముద్రం శివార్లలో ఏర్పాటు చేసిన పేకాట స్థావరాలపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 17 మంది పేకాట జూదరులను అరెస్టు చేసి వారి వద్దనుంచి రూ.1.69 లక్షల నగదు, 13 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్యాయత్నం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన గంగాధర్ అనే చేనేత కార్మికుడు బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శాంతినగర్‌కు చెందిన గంగాధర్ కూలిమగ్గం నేస్తూకుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఇటీవల కాలంలో నేసిన చీరకు గిట్టుబాటు ధర రావడంలేదు. ఈక్రమంలో కుటుంబ పోషణకు దాదాపు రూ.4లక్షల దాకా అప్పులు చేశాడు. దీంతో అప్పులు ఎలా తీర్చాలో తరచూ మనోవేదనకు గురయ్యేవాడు. ఈ నేపథ్యంలో దిక్కుతోచక ఇంటిలో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

'పురం' వైసిపిలో అందరిదీ ఒకే గ్రూపు

ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇక్బాల్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం వైసిపితో గ్రూపులు అనేదే ఉండకుండా చూస్తామని... అంతా ఒకే గ్రూపు అని అది జగన్ గ్రూపు అనికార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీని ఆయన కార్యాలయంలో వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారు పార్టీగలో చోటు చేసుకున్న పరిణామాల గురించి ఎమ్మెల్సీతో చర్చించారు. అనంతరం నాయకులతో ఎమ్మెల్సీ మాట్లాడుతు హిందూపురం నియోజక వర్గంలో గ్రూపులు లేకుండా చేస్తానన్నారు. ఉంటే అది ఒక గ్రూపు ఉండాలని...అది కూడా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రూపుగా ఉండాలని అన్నారు. అందరం కలిస్తే టిడిపి ఇసుక కోట కుప్ప కూలుతుందన్నారు. 2024 ఎన్నికల్లో ఇక్కడి నుంచి నామినేషన్ వేయడానికి బాలకృష్ణ భయపడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అందుకోసం అందరిని కలుపుకుని వచ్చే ఎన్నికల్లో 40 సంవత్సరాల చరిత్రను తిరగ రాసి హిందూపురం నియోజక వర్గంలో వైసిపి జెండాను ఎగురవేసి నియోజక వర్గాన్ని జగన్ మోహన్ రెడ్డికి కానుగ ఇద్దామని అన్నారు. అందుకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబివుల్లా, జెడ్పీటీసీ నాగభూషణం, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

తనకల్లు : మండల పరిధిలోని గోవిందు వారి పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లికార్జున తల్లి వెంకటమ్మ (83) మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కందికుంట ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కదిరి టౌన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 2వేలకిలో మీటర్లు పూర్తయిన సందర్భంగ కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జికందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నేడు బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ కోరారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

లేపాక్షి : మండల పరిధిలోని ఐటిఐ కళాశాలల్లో ప్రవేశానికి అర్హత, ఆసక్తి గల వారు ఈనెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రాయపు రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 1న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 3న కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు.

వృద్ధుల సంక్షేమానికి కృషి

పుట్టపర్తి రూరల్: వృద్ధులు అనాధల సంక్షేమం కోసం తమ సంఘం పనిచేస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం తాత్కాలిక అధ్యక్షులు శివరామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం బ్రాహ్మణపల్లి కళ్యాణమండపంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కాశీం అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధులు, అనాధులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం ఈ సంఘం పనిచేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లా సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. తాత్కాలిక అధ్యక్షునిగా శివరామిరెడ్డి కార్యదర్శిగా అమిర్ భాష ట్రెజరర్ గా చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్ గా నాగేందర్ రెడ్డి నియమించారు. ఈ సమావేశంలో సీనియర్ సిటిజెన్లు, వద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో నాగరాజు, విశ్రాంత తహశీల్దార్ నాగభూషణం, ఎంఇఒ నాగేంద్ర, కొత్తచెరువు మాజీ జెడ్పీటీసీ గఫూర్, పార్థసారథి రెడ్డి పలువురు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం పట్టణంలోని 53 అభివృద్ధి పనులను ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే స్వగృహం నుండి బైక్ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. అనంతరం గూడ్‌షెడ్ కొట్టాలలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుమునకు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మొత్తం 30చోట్ల 53 పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మొత్తం 53 పనులను రూ. 10.42 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు చందమూరినారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెనుజూరి నాగరాజు, గోరకాటి పురుషోత్తం రెడ్డి, కుండా చౌడయ్య, కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు, చెలిమి రామకష్ణమ్మ,తీర్థాల స్వర్ణలత, తదితరులతోపాటు కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, ఆయా శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు కేశవరెడ్డి, రమేష్ బాబు, రామయ్య , ఖాదర్ వలీ , ఇనాయతుల్ల తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు అనంతపురం జిల్లా నాయకులు నాగప్ప, శ్రీ సత్యసాయి జిల్లా నాయకులు బద్దలాపురం నరసింహులు, ధర్మవరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ముసుగు మధు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న అనంతపురంలో జరిగే రజక రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున రజక సోదరీ సోదరీమణులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర రావు, మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, అఖిలభారత మత్స్య కార్మిక సమైక్య నాయకులు సత్యనారాయణ మూర్తి, చేతి వత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ, జి .రామకృష్ణ, మురళి, రామాంజనేయులు, మల్లేనిపల్లి హరికృష్ణ, నాగరాజు, మల్లి, శ్రీనివాసులు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - రొద్దం

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. మండలంలోని నరనాగేపల్లిలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి నారాయణ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలందరికీ లబ్ధి

గోరంట్లరూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేతుతోందని ఎంపీడీవో రఘునాథ గుప్తా పేర్కొన్నారు. బుధవారం గోరంట్ల మండల పరిధిలోని పులేరు, వెంకటరమణ పల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలేరు సర్పంచి ప్రభాకర్ రావు, వెంకటరమణ పల్లి సర్పంచి అశ్వర్థరెడ్డి ఎంపీటీసీ తాహారాబి, హైదర్ వలి, పంచాయతీ కార్యదర్శులు శంకర్, యోగి, సచివాలయం సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే

తలుపుల : మండలంలోని వేపమానిపేటలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లికార్జున, నాయకులు గిరిధర్ రెడ్డి, రఘురాం, ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డితో పాటు ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, తహశీల్దార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా అర్జీదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సారక్క నరసింహమూర్తి, తహశీల్దార్ దాసరి రమేష్, ఎంపీడీవో మునిస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పల్లికుంట గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ మహిళలు పలు సమస్యలపై ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : మండలంలోని గుండమల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజమ్మ నరసింహమూర్తి, ఎంపీపీ కవిత సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ కుమారుడు జయరాజు, వైసిపి నాయకులు మంజునాథతో పాటు నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే సిద్దా రెడ్డి అన్నారు.కదిరి మున్సిపల్ పరిధిలోని నిజాంవళి కాలనీ నందు బేరిపల్లి క్వార్టర్స్, మరియు నానా దర్గా వార్డు సచివాలయాలకు సంబంధించి ముత్యాలచెరువు గ్రామ సచివాలయం నందు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాదిక్‌తో పాటు ఎంపిపిలు, జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రవ్యాపారులపై దాడి హేయం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పట్టు చీరల బకాయిలు అడిగినందుకు ధర్మవరం చేనేత వస్త్రవ్యాపారులపై దాడి చేసి ఆపై ఆదృశ్యాలను సామాజిక మాద్యమాలలో పోస్టుచేయడం అత్యంత హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహస్తకళల అబివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి అన్నారు. విజయవాడ ఘటన బాధిత వస్త్రవ్యాపారులు గిర్రాజు శశి, కోటం ఆనంద్‌ను బుధవారం ఆమెతోపాటు జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బడిగించల చంద్రమౌళి తదితరులు పరామర్శించారు. జరిగిన విషయాన్ని అడిగితెలుసుకున్నారు.. సందర్భంగా విజయలక్ష్మి ఈ మాట్లాడుతూ విజయవాడ ఆలయ సిల్క్స్ యజమాని అవినాశ్ గుప్త, చేవేళ్ల నాగేశ్వరరావు చేతిలో దాడికి గురైన విషయాన్ని యావత్ చేతివృత్తుల కళాకారులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు ఇకపై జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి చేనేత చిరువ్యాపారులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. లేపాక్షి ఎంపోరియంలో ఇద్దరి వ్యాపారులకు కౌంటర్ ఏర్పాటుచేసి వారు నేసిన చీరలను విక్రయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సెంట్రల్ గవర్నింగ్ కమిటీ మెంబర్ గిర్రాజు నగేశ్, నాయకులు పుట్లూరు రామకృష్ణ, తొగటవీర క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకులు మూలంచంద్రప్ప, చేనేత నాయకులు పాల్గొన్నారు.

నల్లచెరువు : చేనేతలపై జరుగుతున్న దాడులను ఆపాలని చేనేత సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన అప్పుకు సంబందించిన డబ్బులు అడిగినందుకు దాడి చేయడం దారుణమన్నారు. చేనేత వ్యాపారులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కా లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, హరికృష్ణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు వేతనాలు మంజూరు చేయాలి

పుట్టపర్తి రూరల్: అంగన్వాడీలకు పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని అంగన్వాడీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటలక్ష్మి కోరారు. ఈమేరకు ఆమె బుధవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ఐసిడిఎస్ పీడీ కార్యాలయంలో పీడీ లక్ష్మికుమారికి వినతి పత్రాన్ని అందజేశారు. 10 ,11వ తేదీల్లో దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో ప్రభుత్వాలకు కనువిప్పు కావాలని, జిల్లా కేంద్రంలో జరిగిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామానుజమ్మ, మహిళా కార్యదర్శి పరిమిళ, పార్లమెంటు ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, హిందూపురం పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

NAME CHANGE

SHAIK MOHAMMED RAFIQ (NEW NAME) AS PER AADHAR CARD
SHACIK MOHAMMED RAFIQ (OLD NAME) AS PLR PASSPORT
ADRESS:9-243-1, MEKALA MABU STREET, RAYACHOTI ROAD, KADIRI TOWN, SRI SATYA SAI DIST, A.P 515591

NAME CHANGE

SHAIK MUBEEN TAJ (NEW NAME) AS PER AADHAR CARD
MUBEEN TAJ (OLD NAME) AS PER PASSPORT
ADRESS:9-243-1, MEKALA MABU STREET, RAYACHOTI ROAD, KADIRI TOWN, SRI SATYA SAI DIST, A.P 515591

NAME CHANGE

SHAIK MOHAMMED ABDUL KHALID (NEW NAME) AS PER AADHAR CARD & S.S.C MARKS MEMO
SHAICK MOHAMMED ABDUL KHALEED (OLD NAME) AS PER PASSPORT
ADRESS:9-243-1, MEKALA MABU STREET, RAYACHOTI ROAD, KADIRI TOWN, SRI SATYA SAI DIST, A.P 515591

NAME CHANGE

SHAIK MOHAMMED ZUNAID (NEW NAME) AS PER AADHAR CARD, AS PER STUDY CERTIFICATE
SHAICK MOHAMMED ZUNEAD (OLD NAME) AS PER PASSPORT
ADRESS:9-243-1, MEKALA MABU STREET, RAYACHOTI ROAD, KADIRI TOWN, SRI SATYA SAI DIST, A.P 515591

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు,కదిరి

O.S.NO:426/2021

Between:
బొమ్మిరెడ్డి నరసింహరెడ్డి S/o రామచంద్రారెడ్డి No:9/2 చిన్నయల్లంపల్లి H/o జోగన్నపేట నల్లచెరువు మండలం ...వాది
మరియు
బీరే క్రిష్ణ ప్రసాద్ నాయుడు S/o నంజుండప్ప, ఇనగలూరు ఓ.డి.చెరువు మండలం. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 09/08/2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 09/08/2023 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని పక్షములో పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా :09/08/2023
స్థలం: కదిరి

చంద్రశేఖర్ రెడ్డి., బి.ఎ.బి.ఎల్

వివాదాస్పదంగా మారిన నక్కలగుట్ట లేఅవుట్

అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల పరిధిలోని నక్కలగుట్ట లేఅవుట్ రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. అర్హులైన పేదలందరికీ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సర్పంచి గంగాదేవి నరసింహామూర్తి, నాగినేని చెరువు సర్పంచి అంజి నాయక్, వైస్ ఎంపిపి వెంకటనారాయణ రెడ్డి వైసీపీ నాయకులు ఎల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు లబ్ధిదారులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు పైన బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నక్కలగుట్ట స్థలాల్లో అనర్హులకు స్థలాల కేటాయించారని విమర్శించారు. పట్టాలు పొందిన అర్హులకు అధికారులు స్థలాలు చూపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ సిఐ కరుణాకర్, స్థానిక ఎస్ఐ విజయ్ కుమార్, తహశీల్దార్ సురేష్ కుమార్ నాయకులతో మాట్లాడారు. లేఅవుట్ స్థలాలను సర్వే చేయించి రెండు రోజుల్లో అర్హులకు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

అర్హులకు స్థలాలు కేటాయించాలంటూ వైసిపి ఆందోళన